విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 31 మే 2025 8 పేజీలు

వెంటాడుతున్న తాగునీటి సమస్య

- ముందుకు సాగని 'వెలుగొండ ప్రాజెక్టు' పనులు
- పడకేసిన పారిశుద్ధ్యం
- మార్కాపురంలో మధ్యలోనే మెడికల్ కళాశాల పనులు
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో తాగునీటి సమస్య వెంటాడుతుంది. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. రోడ్లు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. పారిశుద్ధ్యం పడకేసింది. పశ్చిమ ప్రాంతాల్లో తాగునీటి సమస్య రోజురోజుకు మరింత జఠిలంగా మారుతుంది. మరోపక్క మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలన్న నినాదం రోజురోజుకు బలంగా వినిపిస్తుంది. మార్కాపురంలో నిర్మించిన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డితో పాటు జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లాలోని అధికార యంత్రాంగం హాజరు కానుంది. జిల్లాలోని సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి జిల్లా సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను రాబట్టుకోవడంలో కొత్త పనులకు ఆమోదాలు తదితర అంశాలపై నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదైంది. ఈ ఏడాది కాలంలో ఒంగోలు కార్పొరేషన్‌తో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో అభివృద్ధి మార్క్ అక్కడక్కడ కన్పిస్తున్నప్పటికీ గ్రామాల్లో మాత్రం స్థానిక సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండగా, త్రాగునీటి సమస్య రోజురోజుకు పెరుగుతుంది. యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ట్యాంకర్లకు డబ్బులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సప్లై చేసేవారు - మిగతా 7 లో

సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలి

- ఒంగోలు, యర్రగొండపాలెంలో నూతన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు
- అధికారులకు మంత్రి డోలా వీరాంజనేయస్వామి ఆదేశం

విశాలాంధ్ర - ఒంగోలు : పాఠశాలలు ప్రారంభించేనాటికి జిల్లాలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించేనాటికి జిల్లాలోని ఎస్సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడా పెండింగ్ లేకుండా అన్ని వసతి గృహాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఒంగోలు, యర్రగొండపాలెంలో నూతన వసతి గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ.143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు.

2న ధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయల వద్ద జూన్ 2 న జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణం పోలేరమ్మ గుడి వద్ద ఉన్న బికేయంయు జిల్లా కార్యాలయంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. సింగరకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 2న జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో నివాస స్థలాలకు అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులు, సిపిఐ పార్టీ, బికేఎంయు నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడి బత్తుల అశోక్, ఏడుకొండలు రెడ్డి, కీర్తి వెంకటేష్,పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో వెన్నుపోటు

- నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన తరువాత వాటిని విస్మరించి ప్రజలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి నిరసన తెలిపేందుకు వైసీపీ నాయకత్వం సంకల్పించిందని జిల్లా అధ్యక్షుడు మేరగ నాగార్జున అన్నారు. శుక్రవారం గుళ్ళ పల్లిలోని రేపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ క్యాంపు కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారమే పరమావధిగా సాధ్యం కావని తెలిసి కూడా ప్రజలను తప్పుదారి పట్టించి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు తన స్వప్రయోజనాలను చూసుకుంటూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులకు - మిగతా 7 లో

పొదిలిలో పేలిన గ్యాస్ సిలిండర్

విశాలాంధ్ర-పొదిలి : కూరల విక్రయ కేంద్రం నందు గ్యాస్ సిలిండర్ నుండి మంటలు వ్యాపించి, పెద్ద పేలుడు సంభవించిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. విశ్వనాధపురం మొదటి లైనులోని బిజెయం కూరల విక్రయ కేంద్రంలో కూరలు తయారీలో ఉన్నప్పుడు మంటలు చెలరేగి ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. ఆ శబ్దం విని స్థానికులు అక్కడికి చేరి అగ్నిమాపక దళానికి సమాచారం అందజేశారు. అగ్ని మాపక వాహనం వచ్చే లోపు స్థానికులు మంటలను అదుపు చేశారు. తర్వాత అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను పూర్తిగా నియంత్రించారు. అధికారులు మాత్రం సిలిండర్ లీక్ వల్ల కానీ, లేదా విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చు అని అన్నారు. ఈ సంఘటనలో గణనీయమైన ఆస్తి నష్టం సంభవించగా, ప్రాణహాని ఏమీ జరగలేదు.

శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో 'దద్దాల'

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. శ్రీ పోలేరమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌ని ఘనంగా సన్మానించారు. భువనగిరి వెంకటయ్య, మిత్తికాల గురవయ్య, మన్నేపల్లి పెద్దన్న, ఎం.వెంకటేశ్వర్లు, గిద్దామాలకొండయ్య,గ్రామ సర్పంచ్ భాను తేజ, తిరుమలయ్య, కొత్త శ్రీనివాసులు,కొత్త నాగేశ్వరావు, కొత్త తిరుమలయ్య, కలిగిరి శ్రీరాములు, బండి పద్మనాభం, బుర్రాల పార్థసారధి, కొత్త వాసు, కొత్త వీరయ్య, గోబ్బిళ్ల శ్రీనివాసులు, తమ్మినేని శివరామిరెడ్డి, ప్రభాకర్, ఈర్ల శ్రీను, మోటు తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కొవిలంపాడు సర్పంచ్

విశాలాంధ్ర-సిఎస్‌పురం : టీబి ముక్త భారత్ అభియాన్ అవార్డును జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్న కొవిలంపాడు సర్పంచ్ శుక్రవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఎస్ పురం మండలం కోయిలంపాడు గ్రామపంచాయతీని టీబీ రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైనందున గతంలో జిల్లా వైద్య అధికారులు జిల్లాలో సర్వే చేపట్టారు. చేపట్టిన సర్వేలో కోవిలంపాడు గ్రామ పంచాయతీలో ఎటువంటి టిబి కేసులు లేనందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డులను అందుకోవటం జరిగింది. గ్రామ సర్పంచి ఖాదర్బీ బుజ్జి తెలిపారు.

రేపటి నుంచి డీలర్ల వద్దనే రేషన్ పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు :

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ సరుకులను జూన్ 1వ తేదీ నుంచి చౌక దుకాణాల డీలర్ల ఇంటి వద్ద నుంచి లబ్దిదారులకు అందించాలని సంతమాగులూరు తహశీల్దార్ కె.రవిబాబు ఆదేశించారు. ఈమేరకు ఆయన శుక్రవారం మీడియా ద్వారా మార్గదర్శకాలను తెలియజేశారు. ఇప్పటికే ఎండీయూ ఆపరేటర్ల వ్యవస్థ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇకపై ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు డీలర్ల ఇంటికి వెళ్లి బియ్యం, పంచదార సరకులు తెచ్చుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే డీలర్లు కూడా సరకులు పంపిణీ చేసేఘ అన్ని రోజులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గం.వరకు, తిరిగి సాయంత్రం 4గం. నుంచి 8గంటల వరకు దుకాణాలు తెరచి అందుబాటులో ఉండాలని చెప్పారు. అంతేకాకుండా 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటికెళ్లి సరకులు అందజేయాలని పేర్కొన్నారు. దుకాణంలో ఉపయోగించే యంత్ర పరికరాలపై తూనికలు, కొలతల శాఖతో సీల్ వేయించినవి వాడాలన్నారు. దీంతో పాటు సరకుల నిల్వలు సూచించే బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. రేషన్ పంపిణీ విషయంలో లబ్దిదారుల నుంచి ఫిర్యాదులు వచ్చినా, అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరికలు జారీ చేశారు.

పర్చూరు ప్రగతికి జెడ్పీ నిధులతో బాటలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు నియోజకవర్గ అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారు. జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ జిల్లా పరిషత్ ముఖ్య కారణర్వాహణాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో 19 పనులకు గాను రూ .93.50 లక్షలు నిధులు మంజూరు చేశారు. ప్రధానంగా గ్రామాలలో హిందూ ముస్లిం ఎస్సీ స్మశానవాటికలు, గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్లు, స్మశానాల ప్రహరీ నిర్మాణాలు, మంచినీటి వసతికి నిధులు విడుదల చేశారు.

గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా.....

మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో హిందూ స్మశాన వాటిక వారి నిర్మాణానికి రూ. 10లక్షలు, అలాగే మార్టూరులోని బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశాన వాటికకు రూ. 10 లక్షలు, యద్దనపూడి గ్రామంలో పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి సైదులు ఇంటి వరకు రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం, యద్దనపూడి మండలంలో గన్నవరంలో రమణాయ కుంట గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, పర్చూరు మండలం నాగులపాలెం ముస్లిం స్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి రూ. 10 లక్షలు, పర్చూరు మండలం గొల్లపూడి గ్రామంలో ఎస్టీ కాలనీ మంచినీటి వసతికి రూ .3 లక్షలు, పర్చూరు మండలం ఉప్పుటూరులో హెూమియోపతి వైద్యశాల బిల్డింగ్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామంలో బాపినీడు కుంట గ్రావెల్ రోడ్డుకు రూ. 4 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా తిమిడ్డపాడు గ్రావెల్ రోడ్డుకు రూ. 3.50 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి స్వర్ణ కెనాల్ గ్రావెల్ రోడ్డుకు రూ. 3 లక్షలు , చిన్నగంజాం మండలం చింతగుంపల హిందూ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, చింతగుంపల ఎస్సీ స్మశాన వాటికకు రూ .5 లక్షలు, కడవకుదురు ఒంగోలు చీరాల డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, కారంచేడు ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 10 లక్షలు, కారంచేడు కుంట డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేశారు.

అరాచక పాలన నుంచి అభివృద్ధి పరుగులు

వైసీపీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రతినిత్యం ప్రజల కోసం అభివృద్ధి దిశగా పనిచేస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో తనకున్న పరిచయం, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి నిధులు భారీగా తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి చేసి నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోరం లేకుండానే సర్వసభ్య సమావేశం

- ముగ్గురు ఎంపిటీసీలు, ఆరుగురు సర్పంచ్‌లతో మమ
- అధికారుల్లోనూ పలువురు గైర్హాజరు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం కోరం లేకుండానే సాగింది. నిబంధనల ప్రకారం 1/3 వంతు (6 మంది ఎంపీటీసీలు) సభ్యులు హాజరు కావాల్సి ఉంది. అయితే ఇక్కడ 17మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. ఇక సర్పంచుల విషయానికి వచ్చేసరికి 20 మందికి 14 మంది డుమ్మా కొట్టారు. వీరితోపాటు శాఖల అధికారులు కూడా గైర్హాజరయ్యారు. మండలంలో తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వాడీవేడిగా సాగాల్సిన సభ అధికారుల సమీక్షలకే పరిమితం అయింది. ఎంపీడీవో జ్యోతిర్మయి మాట్లాడుతూ.. భర్త చనిపోయిన తర్వాత భార్యకు, ఒంటరి మహిళలకు ఇచ్చే స్పౌజ్ పెన్షన్ల కోసం మండలంలో 246 అర్జీలు రాగా, 166 మంది అర్హత పొందినట్లు చెప్పారు. అలాగే యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధి, వెలుగు శాఖల వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు యోగా శిక్షణ కోసం 8500 మంది రిజిస్టర్ నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వారందరికీ ట్రైనింగ్ అయిన సచివాలయం సిబ్బందితో జూన్ 2వ తేదీ నుంచి ఆయా గ్రామ పంచాయతీల వద్ద శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో నెలకొన్న అపరిశుభ్రత వాతావరణాన్ని సమూలంగా తొలగింపు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పారిశుద్ధ్యం మెరుగు కోసం కార్యదర్శులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కృషి చేయాలని ఆదేశించారు. తాను గ్రామాల్లో పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రజల ఇంటి నివాసాలు, పరిసరాలలోని చెత్తచెదారం, వ్యర్థాలు కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కె.రవిబాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సాగు నీటి పన్ను చెల్లించాలని, మండలంలో అధిక సంఖ్యలో బకాయిలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఈ విషయంలో వీఆర్వోలు చొరవ చేసుకొని రైతులకు అవగాహన కల్పించి వసూలు చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి లావణ్య మాట్లాడుతూ.. కౌలురైతు అందరూ గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అవి ఉంటేనే ప్రభుత్వం అందించే రాయితీలు, పంటలకు గిట్టుబాటు ధర, నష్టపరిహారం అందుతాయని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ తరపున ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సూచనలు, సలహాలను తమ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు జరిగే యోగేంద్ర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది వడదెబ్బకు గురైనట్లుగా మండలంలో ఎక్కడా కేసులు నమోదు కాలేదని చెప్పారు. వెలుగు ఏపీఎం హనుమంతరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళా సంఘాలకు స్త్రీనిధి కింద రుణాలు అందించామన్నారు. కుటీర పరిశ్రమల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాల మంజూరు చేపట్టిందన్నారు. సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ డి.సుధ మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీ నుంచి మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు యథాతథంగా ప్రారంభమవు తాయని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు పి.వెంకారావు, ఎం.రాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు వయ్యకంటి మస్తాన్ వలి, సర్పంచులు సన్నెబోయిన గురుయాదవ్, జిర్రా విజయబాబు, డి.రంగనాథబాబు, దిండు హనుమంతరావు, ఐనాల గోపీ, పుచ్చకాయల నాగేశ్వరరావు, ఏపీఓ బాలు నాయక్, సూపర్ వైజర్ ప్రమీల పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర'పై అవగాహన

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల పరిధిలోని జానకవరం, ముప్పవరం, జాగర్లమూడివారిపాలెం కశ్యాపురం గ్రామ పంచాయితీల నందు స్వచ్ఛ -ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త వేరు చేసే విధానం గురించి పీఎం సూర్య ఘర్, యోగ ఆంధ్ర గురించి గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. జనకవరం నందు జరిగిన జరిగిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ తలపనేని వీరమ్మ, ఎంపీటీసీ సభ్యులు గుర్రం కళ్యాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు, పంచాయితీ కార్యదర్శులు బి.రాంబాబు, టి.మల్లికార్జున పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- 2న ధర్నా విజయవంతం చేయండి
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవెండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జూన్ రెండవ తేదీన మండల కార్యాల వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవెండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాల నిర్మాణం చేపట్టిందని వాటిల్లో 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఆగిపోయిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని, సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో తేదీ జరిగే ధర్నాకు సిపిఐ పార్టీ సానుభూతిపరులు, సభ్యులు, అర్హులైన పేదలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శులు వై వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

మురికి కాలువలపై ఆక్రమణలు తొలగించాలి

మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి పట్టణంలో మురికి కాలువలపై అక్రమంగా ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారు తక్షణమే ఆక్రమణలు తొలగించాలని లేకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఇటీవల వచ్చిన పొదిలి మున్సిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి వ్యాపారుల వద్దకు తన సిబ్బందితో వెళ్లి తెలిపారు . పొదిలి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ప్రతి షాపుని తనిఖీ నిర్వహించారు. ఈగలు దుమ్ము దూళి ఉండకూడదని తెలిపారు . హోటల్ పరిశుభ్రతను పరిశీలించి అక్కడ నీటి నిలువ ఉన్న ప్రాంతం బాగాలేదని, అలా ఉండకూడదని వాళ్ళకి సలహాలు సూచనలు తెలిపారు. డిపో ప్రాంగణ బయట ప్రాంతాన్ని పరిశీలించి అన్ని వ్యాపారులకు కాలువలపై ఎటువంటి వ్యాపారం జరగకూడదని కాలవల లోపల భాగం లోనే వ్యాపారం చేసుకోవాలని అన్నారు. మీ వ్యాపారం సరిగా జరగాలంటే మున్సిపల్ కాలువ బయట ఏమీ ఉండకూడదని దీంతో ట్రాఫిక్ ఇబ్బందికరంగా ఉంటుందని, పలు సమస్యలు వస్తాయని తెలియజేశారు. పొదిలి లో ఎక్కడా లేని విశాలమైన రోడ్లు ఉన్నాయని, కానీ రోడ్లపైనే వ్యాపారం చేస్తున్నారని దీంతో ట్రాఫిక్ కు బాగా ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కాలువల శుభ్రంగా ఉంటే దోమలు ఉండవని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. నాకు రాజకీయాలతో పనిలేదని, నా డ్యూటీ నేను చేస్తానని , పొదిలి ని డెవలప్ చేయాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ ఎవర ఆక్రమించినా సహించేది లేదని అన్నారు. ప్రజలలో ఇలాంటి అధికారి పొదిలికి రాలేదని, ఎప్పుడో వస్తే అప్పుడే పొదిలి బాగుపడేదని, మరికొందరు మాత్రం ఈయన ఇలా ఎన్ని రోజులో చూద్దాం అని వినికిడిలు వినబడుతున్నాయి. వేచి చూడాలి మరి.

సిల్వర్ అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్

విశాలాంధ్ర-సిఎస్‌పురం : జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న అరివేముల గ్రామ సర్పంచ్ టీబీ ముక్త భారత్ అభియాన్ అవార్డును జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్న అరివేముల గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ శుక్రవారంప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఎస్ పురం మండలం అరువేముల గ్రామపంచాయతీని టిబి రహిత గ్రామపంచాయతీగా ఎన్నికైనందున గతంలో జిల్లా వైద్య అధికారులు జిల్లాలో సర్వే చేపట్టారు చేపట్టిన సర్వేలో అరివేముల గ్రామపంచాయతీలో ఎటువంటి టిబి కేసులు లేనందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డులను అందుకోవటం జరిగింది.

ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి పొదుపు అవసరం

అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మార్కొండాపురం అంగన్వాడీ కేంద్రం నందు కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా "ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు" అంశంపై కిషోర్ బాలికలు, మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం .వి .ఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడ మైనది. పార్వతి మాట్లాడుతూ వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి, భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి పొదుపు ఒక ముఖ్యమైన ప్రక్రియని దీనిని అనుసరించడం ద్వారా వ్యక్తులు తమ ఆర్థిక భవిష్యత్తును మెరుగుపరుచుకోవచ్చునని, భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి ,అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, పెట్టుబడి పెట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. మీరందరూ పొదుపు గ్రూపులో చేరి పొదుపుచేయాలని, 18 సంవత్సరములు నిండు వరకు బాలికలకు పెళ్లిళ్లు చేయొద్దని అన్నారు. యోగాంధ్ర- 20 25 మాసోత్సవాలలో మీరందరూ యోగా, ధ్యానంలో పాల్గొని, మీ శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు, సమతుల్యత, ఒత్తిడి తగ్గింపును సాధించవచ్చునన్నారు. తదుపరి బాల్యవివాహాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించిరి. ఈ కార్యక్రమంలో డ్వాక్రా లీడర్ సౌందర్య, కిషోర్ బాలికలు, మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డీలర్ల వద్దే రేషన్ సరకుల పంపిణీ

చౌక దుకాణాలకు చేరిన బియ్యం, పంచదార

ఎండీయూల సేవలు నిలిపివేత

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎట్టకేలకు ప్రభుత్వం ఎండీయూల (రేషన్ పంపిణీ వాహనాలు) ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థను నిలిపివేసింది. ఎండీయూల ద్వారా జరిగే పంపిణీలో భారీ అవినీతి జరుగుతుందని భావించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. యథావిధిగా పాత పద్ధతిలో డీలర్ల ద్వారా ప్రజా పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టింది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ సరుకులు డీలర్ల వద్ద అందజేయనున్నారు. యర్రగొండపాలెం సివిల్ సప్లై పరిధిలో ఉన్న యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాలకు సంబంధించి రేషన్ సరుకులు డీలర్ల వద్దకు చేరాయి.

మండలాలవారీగా షాపుల వివరాలు : యర్రగొండపాలెం మండలంలో 43, త్రిపురాంతకం మండలంలో 42, పుల్లలచెరువు మండలంలో 35 మొత్తం 120 రేషన్ దుకాణాల ద్వారా డీలర్లు ప్రతి రోజు 1 నుంచి 15వ తేదీ వరకు తెల్లకార్డుదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని సివిల్ సప్లై డీటీ భ్రమరాంబ, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాధాకృష్ణ తెలిపారు.

మహానాడు విజయవంతం

టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కడపలో జరిగిన మహానాడు సభకు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పువ్వాడి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన మహానాడుకు అశేష జన వాహిని పాల్గొన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు. కష్టించి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని అన్నారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, యారవ సంజీవ్ ప్రసాద్ రెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర చారి, పందిటి హరీష్, తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబయ్య, పిడుగు శీను పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవంలో 'బొల్లా'

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవముగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పామూరు మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లారీ కింద పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-కొమరోలు : లారీ క్రిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎర్రపల్లె సమీపంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మదవపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనటంతో శ్రీకాంత్ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి లారీ ఢీకొని శ్రీకాంత్ పై నుండి వెళ్లిపోవడంతో శరీరం ఛిద్రమైంది. ఘటనలో మరో యువకుడుకు తీవ్ర గాయాలు అయ్యాయి. శ్రీకాంత్ తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చౌక ధరల దుకాణాల్లో తహసీల్దార్ తనిఖీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని చౌక ధరల దుకాణాలను శుక్రవారం తహసీల్దార్ పోపూరి సింగారావు తనిఖీ చేశారు. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ సరుకులను కార్డుదారులకు రేషన్ షాపుల వద్దనే పంపిణీ చేయుచున్న నేపథ్యంలో శనివారం లోపు మండలంలోని అన్ని చౌక ధర దుకాణాలను పూర్తిగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం పంగులూరు గ్రామంలోని డీలర్ జమున రేషన్ షాప్ నెంబర్ 0826033ను తాసిల్దార్ సింగారావు తన సిబ్బందితో వెళ్లి స్వయంగా తనిఖీ చేశారు షాప్ పేరు, డీలర్ పేరు, స్టాక్ బోర్డు లోని వివరాలు, ఈ పీ ఓఎస్ మిషన్ అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పూర్తిగా తనిఖీ చేశారు స్టాక్ బోర్డుల్లో వివరాలు సక్రమంగా పొందుపరచాలని సరుకులను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు

రెండో రోజు యోగా డే

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి పాల్గొని యోగ వల్ల ప్రయోజనాలు విశిష్టతను ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొని యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో పీఎస్ఆర్వీఎస్ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు..

దంపతులకు గాయాలు

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని దంపతులు వారి మనవడు గాయపడిన సంఘటన అద్దంకి మేదరమెట్ల రోడ్డులోశు క్రవారం జరిగింది. మోదేపల్లి గ్రామానికి చెందిన నూతలపాటి శ్రీను అతని భార్య ఆదిలక్ష్మి మనవడు లోహిత్ కుమార్ శుక్రవారం ద్విచక్ర వాహనంపై మణికేశ్వరం గ్రామానికి వెళ్లి అద్దంకి వస్తుండగా మార్గమధ్యలో కొంగపాడు డొంక వద్ద వెనుక నుంచి కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో దంపతులు వారి మనవడు కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఒకటిన్నర సంవత్సరం బాలుడు లోహిత్ కుమార్ కు తీవ్ర గాయాలు కావడంతో బాలుడిని మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

బస్సులో నుంచి జారిపడి మహిళకు గాయాలు



విశాలాంధ్ర - అద్దంకి : ఆర్టీసీ బస్సులో నుంచి జారిపడి మహిళ గాయపడిన సంఘటన అద్దంకి మండలం చక్రాయపాలెం వద్ద శు క్రవారం జరిగింది. బల్లికురవ మండలం కొత్తూరు అరుణగిరి తండాకు చెందిన మారుని భాయ్ మహిళ శుక్రవారం అద్దంకి నుండి ఆర్టీసీ బస్సులో కొప్పెరపాడు వెళుతుండగా మార్గమధ్యలో కొప్పెరపాడు స్టేజి అనుకొని చక్రాయపాలెం వద్ద బస్సు దిగుతుండగా జారిపడి అరుణ భాయ్ కు గాయాలయ్యాయి. గాయాలైన క్షతగాత్రురాలను చికిత్స నిమిత్తం స్థానికులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

మనోవేదనలో పొగాకు రైతులు

విశాలాంధ్ర – కొండపి : కొండపి నియోజకవర్గంలో ఈ సంవత్సరం పొగాకు సాగు చేసిన రైతుల పని అగమ్య గోచరంగా తయారైంది. గత మూడు సంవత్సరాలుగా పొగాకు మార్కెట్ రైతుకు అనుకూలంగా ఉండటంతో ఈ సంవత్సరం సైతం రైతులు అధిక మొత్తంలో పొగాకు సాగు చేశారు. 2024 – 25 సంవత్సరం గాను కొండపి పొగాకు వేలంకేంద్రం పరిధిలో రైతులకు పొగాకు బోర్డు 12 మిలియన్ కేజీల పొగాకు పంట అమ్ముకోవడానికి అనుమతి ఇచ్చింది. కాగా పొగాకు రైతులు 18.5 మిలియన్ కేజీల పొగాకును అంచనాలకు మించి పండించడం జరిగింది. కొండపి పొగాకు వేలం కేంద్రం పరిధిలో కొండపి , మర్రిపూడి, జరుగుమల్లి మండలాల పరిధిలో 3, 974 మంది రైతులు 2,845 బేరన్ల పరిధిలో పొగాకు సాగు చేశారు. రైతులకు 7,732 హెక్టార్ల పొగాకు సాగుకు బోర్డు అనుమతి ఉండగా రైతులు అంతకుమించి 10, 369 హెక్టార్లలో పొగాకు సాగు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో సైతం పొగాకు ఇబ్బడి ముబ్బడిగా ఉత్పత్తి కావడంతో ఈ సంవత్సరం పొగాకు మార్కెట్ అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో పొగాకు మార్కెట్ ముందుకు పోతే నుయ్యి వెనక్కి పోతే గొయ్యి అన్న చందంగా తయారయింది. ప్రతిరోజు కొండపి పొగాకు వేలం కేంద్రం నుండి రైతులు తమ పొగాకును అమ్ముకోలేక తెచ్చిన చెక్కులను తెచ్చినట్లే సగానికి పైగా వెనక్కి తీసుకెళుతున్నారు. కొండపిలో మార్చి 10న ప్రారంభమైన పొగాకు వేలం ఇప్పటికీ 65 రోజులు సాగిన పొగాకు మార్కెట్ ఊపొందుకోలేదు. అత్యధిక ధర కేజీ 250 రూపాయలు ధరల పట్టికలో చూపిస్తున్న ఒకటి అర బేల్స్ కు తప్ప ఆ రేటు మిగతా బెల్స్‌కు రావడం లేదు. మొద్దు పచ్చ, బ్రౌన్, మాడు తదితర పొగాకు ను వ్యాపారులు అసలే కొనడం లేదు. దీంతో బోర్డు అధికారులు రైతుకు ప్రతిరోజు బ్యారెన్ కు రెండు బేళ్ళు మించి ఇవ్వలేకపోతున్నారు. రైతుల ఇళ్లల్లోనే పొగాకు మగ్గిపోతుంది. కలర్ మారిపోతుంది. బూజు పట్టిపోతుంది. బరువు తగ్గిపోతుంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ కొండపి పొగాకు వేలం కేంద్రంలో రైతులు కేవలం 4.5 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే అమ్ముకోగా ఇంకా రైతుల వద్ద 14 మిలియన్ కేజీల పొగాకు పైగా మగ్గిపోతుంది. దీంతో ఈ సంవత్సరం మొత్తం కూడా పొగాకు వేలం కొనసాగే పరిస్థితి ఉందని అటు బోర్డు అధికారులు, ఇటు రైతులు అంటున్నారు. 27 పొగాకు కంపెనీలు పొగాకు కొనుగోలు చేస్తామని బోర్డు అధికారులకు లిఖితపూర్వకంగా తెలిపిన కేవలం 10 నుండి 12 కంపెనీలు కొనుగోలులో పాల్గొంటుండగా మిగతా కంపెనీలు ముఖం సాటేస్తున్నాయి . ఆర్డర్ లేవని మాకు అవసరమైన పొగాకు లేదని ఏదో కుంటి సాకులు చెప్పి తప్పించుకు తిరుగుతున్నారు. బోర్డు అధికారులు సైతం వ్యాపారుల ఒత్తిడికి తలొగ్గి ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మరోపక్క బేరన్ పొగాకు సాగు చేయడానికి 14 లక్షలు వరకు ఖర్చు వచ్చిందని రైతులు తెలిపారు. కాగా 10 లక్షలు కూడా చేతికి అందే పరిస్థితి లేదని అమ్మకాలు అయ్యేసరికి ఒక బేరన్ పొగాకు సాగు చేసినందుకు నాలుగు లక్షల పైగా నష్టం మూట కట్టుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా కృషి చేస్తామని ప్రభుత్వం చెబుతున్న ఇంతవరకు ఒక్క అడుగు ముందుకు పడలేదని తమ ఇబ్బందులు తీరలేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు రాణి విషయమై కొండపి పొగాకు వేలం కేంద్రం అధికారి జి.సునీల్ కుమార్‌ను వివరణ కోరగా ఈ సంవత్సరం పొగాకు మార్కెట్ సక్రమంగా లేదని ఇంకా కొన్ని కంపెనీలు వేలంలో పాల్గొనాల్సి ఉందని జింబాబ్వే తదితర దేశాల్లో పొగాకు మార్కెట్ పూర్తి అయిన తర్వాత కంపెనీలు వేలంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

కౌలు పత్రాల జారీపై అవగాహన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కౌలు పత్రాల జారీపై వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి శుక్రవారం అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ యం.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 2019 కౌలు హక్కుదారు చట్టం ప్రకారం కౌలు రైతుకు కేవలం పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని, భూమి మీద ఎలాంటి హక్కు ఉండదన్నారు. భూ యజమాని ఆధార్, పొలం 1బి, రైతు ఆధార్ నకలుతో కౌలు రైతులు సిబ్బందిని సంప్రదిస్తే వివరాలు సరి చూసి మూడు రోజుల్లోనే కౌలు కార్డులు మంజూరు చేయాలన్నారు. పంట నమోదులో కౌలు రైతులందరిని చేర్పాలని, ఈ కార్డులు కలిగిన కౌలుదారులకు ప్రభుత్వ పథకాలు వస్తాయని, పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చంటూ ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు.

క్షయ రహిత పంచాయతీలకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని టీబీ ముక్త్ పంచాయతీలుగా వద్దిపాడు, సంగాపురం ఎంపికయ్యాయి. ఒంగోలులో జరిగిన క్షయ నిర్మూలన కార్యక్రమంలో జేసీ ఆర్.గోపాలక్రిష్ణ చేతుల మీదుగా ఆయా పంచాయతీల సర్పంచ్‌లకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. క్షయ రహిత పంచాయతీలుగా జిల్లాను రూపొందించేందుకు ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌టీఓ శ్రీవాణి, డిఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

రేషన్ షాపుల్లో అవకతవకలు జరిగితే చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం నిరు పేదలకు అందించే నిత్యవసర వస్తువులు డీలర్లు తప్పనిసరిగా అందించాలని, ఏమైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మండలంలోని ముండ్లమూరు, శంకరాపురం గ్రామాలలో శు క్రవారం రేషన్ షాపులు, పెట్రోల్ బంకులను ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డు తప్పనిసరిగా తీసుకువెళ్లి తమకు రావాల్సిన సరుకులు డీలర్ల వద్దకు వెళ్లి తెచ్చుకోవాలన్నారు. బియ్యంతో పాటు, కందిపప్పు, చక్కెర, డీలర్లు కార్డుదారులకు అంద జేయాలన్నారు. అంత్యోదయ కార్డులో 35 కేజీలు బియ్యాన్ని అందించాలని, డీలర్లు ఎవరైనా బియ్యాన్ని ఇవ్వకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ముళ్లమూరులోని కిసాన్ సేవా పెట్రోల్ బంకును, శంకరాపురంలో రేషన్ షాపును, ముండ్లమూరు లోని భారత్ గ్యాస్ ఆఫీసును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రఘురామకృష్ణరాజుని కలిసిన 'ఏలూరి'

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజుని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా. ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా ప్రకాశం జిల్లా వెనుకబాటుతనంపై విస్తృతంగా చర్చించారని సమాచారం.. ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాల్సి అవసరం ఉందని.. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు.. సానుకూలంగా స్పందించిన రఘురామకృష్ణరాజు, అవసరమైన మేర ప్రకాశం జిల్లా అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, విలువైన సమయాన్ని కేటాయించిన ఉప సభాపతి రఘురామకృష్ణరాజుకి డా. ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో ఎరీక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలో ఈనాడు విలేకరి ఆవులపాటి శ్రీనివాసులు సోదరుడు ఆవులపాటి ప్రసాద్ వివాహవేడుకల్లో ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎర్రకోట పాలెం డాక్టర్ మన్నే రవీంద్ర, మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. దోర్నాల సర్పంచ్ చిత్తూరి హారిక, టీడీపీ కూటమి నాయకులు. బట్టు సుధాకర్ రెడ్డి, షేక్. మాబు, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, వల్లపునేని కాశయ్య, చంటి, ఈదర మల్లయ్య, జెడ్డా రవి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోండి

ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి ఒక్క ఓటర్ ఓటును ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఒంగోలు ఆర్డీఓ ఆఫీస్ నందు శుక్రవారం ఒంగోలు నియోజకవర్గంకు సంబంధించిన పొలిటికల్ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలోఅన్ని పొలిటికల్ పార్టీల సభ్యుల సమక్షంలో ఈ సమావేశం జరిగింది. ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారు ఆదేశాల ప్రకారం మీటింగ్ పెట్టటం జరిగిందని తెలిపారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారు వెంటనే ప్రతి ఒక్కరు ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారి ఓట్లు తొలిగించడం జరుగుతుందని తెలిపారు ఒంగోలు నియోజకవర్గం ఓటర్ల జాబితా ఎటువంటి తప్పులు లేకుండా సరిచేయ్యటం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు, చనిపోయిన వారి ఓట్లను తొలిగించాలని అధికారులను కోరారు. ఒంగోలు మునిసిపల్ అసిస్టెంట్కమిషనర్ కొండయ్య,శివప్రసాద్ ఒంగోలు డిప్యూటీ తాసిల్దార్ అశోక్ ఒంగోలు, పొలిటికల్ పార్టీ సభ్యులు,వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ ఎలక్షన్ సెల్ రిప్రజెంటీటివ్, టీడీపీ స్వరూప్,కాంగ్రెస్ రసూల్, జనసేన రాయపాటి అరుణ, బీజేపీ, గుర్రం సత్యం, అధికారులు ఒంగోలు డిటి సలోమి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

విశాలాంధ్ర - రేపల్లె : రూ.1. 41 కోట్ల రూపాయల నిధుల తో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తూ రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణసమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణసమావేశం చైర్పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జి. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఆయా వార్డులలో సిసి రోడ్లు, మైనర్, మేజర్ డ్రైన్లు అభివృద్ధిపరుచుటకు, మురుగు కాలువలలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించుటకు,పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం తెలిపారు.పురపాలక సంఘ పరిధిలో 2025 – 26 సంవత్సరానికి మునిసిపల్ సరిహద్దుల్లోని రోడ్డు మార్గంలో మైనేని సీతారామయ్య మార్కెట్ ఆశీలు వసూలు చేసుకునే హక్కు మదివాడ శ్రీనివాసరావుకు కల్పిస్తూ ఏప్రిల్ ఒకటి నుండి 31 మార్చి 2026 వరకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. సంబంధించిన 2025 – 26 సంవత్సరానికి మునిసిపల్ కబేలా ఆశీలు.వసూలు చేసుకునే హక్కును షేక్ హీనా కౌసర్ లకు అధికారం కలిపిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.

అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : అర్హులైన నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ తెలిపారు. చీరాలలోని ఏఐటీయూసి కార్యాలయంలో జూన్ 2న జరగనున్న తహశీల్దారు కార్యాలయాల వద్ద జరగనున్న ధర్నా గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్హులైన నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం ఇస్తామని అన్నారని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నదని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలన్నారు. జూన్ నెల రెండవ తేదిన ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. చీరాల నియోజక వర్గంలో ఇండ్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, వారికి అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను ఇచ్చి ప్రతి ఒక్కరి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని అన్నారు. ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు స్థలం కేటాయించి గృహాల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని అన్నారు. గృహాల మంజూరు కోసం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం కోసం జూన్ నెల రెండవ తేదిన సీపీఐ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు, చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, వేటపాలెం మండల కార్యదర్శి బి వెంకటేశ్వర రెడ్డి, సీపీఐ శాఖా సెక్రటరీలు ఎం సాంబశివరావు, జి దుర్గా ప్రసాద్, ఏ నాగమణి, పి రమేష్, బి లీలా సుఖేశ్వరరావు, యు రామమోహన్ రావు, పి నాగమణి పాల్గొన్నారు.

ఎంపీ 'మాగుంట'ను కలిసిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, దండు శ్రీనివాస్ రావు, కృష్ణా రెడ్డి, పేరుకి లక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిశారు.

'మాగుంట'ను కలిసిన బీఎస్ఎన్ఎల్ అధికారులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని బిఎస్ఎన్ఎల్ జిఎం కిషోర్, అల్లూరి శ్రీనివాసరావు, రాంబాబులు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు.

రేషన్ షాపులను తహసీల్దార్ తనిఖీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల తహశీల్దారు షేక్ సలీమా రేషన్ షాపులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వ ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ సరుకులను కార్డుదారులకు రేషన్ షాపుల వద్దనే పంపిణీ చేయుచున్న నేపథ్యంలో శనివారం లోపు మండలంలోని అన్ని చౌక ధర దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.షాప్ పేరు, డీలర్ పేరు, స్టాక్ బోర్డు లోని వివరాలు, ఈ పీ ఓఎస్ మిషన్ అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పూర్తిగా తనిఖీ చేశారు. స్టాక్ బోర్డులో వివరాలు సక్రమంగా పొందుపరచాలని సరుకులను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తాసిల్దార్ డీలర్లకి సూచించారు.

ప్రజా దర్బార్‌కు 85 అర్జీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎంఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత డిపార్ట్మెంట్స్‌కు పంపించి త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. 85 అర్జీలు రాగా పెన్షన్ కోసం 21 అర్జీలు, ఇళ్ల స్థలాల కోసం 49 అర్జీలు ఇతర సమస్యలపై 15 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్ రావు, గంజి పురుషోత్తం, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఉల్లాసం ఉత్సాహం

విశాలాంధ్ర - రేపల్లె : యోగా చేయటం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని రేపల్లె ఎంపీడీవో ఎం.శోభారాణి అన్నారు. రేపల్లె మండల పరిషత్ ఆధ్వర్యంలో రైలుపేట రామకోటి పేటలో గల సీతారామ యోగిని కళ్యాణమండపంలో ఈనెల 29 నుండి జూన్ రెండో తేదీ వరకు నిర్వహిస్తున్న యోగా ఆంధ్ర లో భాగంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు. ఎంపీడీవో శోభారాణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, యోగ శిక్షకులు యోగాసనాలు చేశారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు : పొగాకు రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిసికి రూ. 300 కోట్లు కేటాయించి రంగంలోకి దించి కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రతినిధి బృందం తో కలసి ఒంగోలు -2 (త్రోవగుంట) వేలం కేంద్రాన్ని వారు సందర్శించారు. వేలం నిర్వహణ తీరు, మార్కెట్ లో లభ్యమవుతున్న ధరలు, తదితర అంశాలపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు బోర్డు,ఐటిసి వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. ఐటీసి కంపెనీ రైతులకు సరైన ధర కల్పించకుండా నియంత్రిస్తున్నట్లు ఆరోపించారు. పొగాకు ధర పతనం అవుతున్నా ఐటిసి షేర్లు ధర పెరగడం ఆంతర్యం ఏమిటని కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. రైతుల పక్షానరైతు ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించినప్పుడు అయిదో పదో పెంచడం, ఆ తరువాత ధరలు దిగజార్చడం పట్ల ఆయన అధికారులను కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు.

విద్యా మిత్ర సామాగ్రి స్టాక్ పాయింట్ల తనిఖీ

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర సామాగ్రి స్టాక్ పాయింట్లను సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్నకుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వము ద్వారా సరఫరా కాబడుతున్న పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు, డిక్షనరీలు మరియు బెల్టుల యొక్క నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసినారు. మిగిలిన సామగ్రి త్వరలో సరఫరా అవుతుందని తెలిపాడు. పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి విద్యార్థిని విద్యార్థుల చేతుల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర సామాగ్రిని అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు ఇచ్చేటువంటి కిట్టు యొక్క విలువను అందరూ గుర్తించాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా తగిన సలహాలు సూచనలు ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మండలంనకు సరఫరా చేయబడినటువంటి సామగ్రిని మండల ఇండెంట్‌ను పరిశీలించారు. మండల స్థాయి రిసీవింగ్ టీం సభ్యులు మరియు డిస్ట్రిబ్యూషన్ సభ్యులు కిట్‌లు పంపిణీ చేసేటప్పుడు క్వాలిటీ చెక్ చేసుకొని, నాణ్యమైన వాటిని పంపిణీ చేయాలని, డ్యామేజీ ఏమైనా ఉన్న యెడల వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. విద్యా కిట్ల పంపిణీని పర్యవేక్షించడానికి స్టేట్ నుండి ఒక సీనియర్ అధికారిని నోడల్ ఆఫీసర్ గాను జిల్లా సమగ్ర శిక్ష నుండి ఒక అధికారిని పరిశీలకుడి గాను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఓ.వి. వీరారెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కె సుధాకర రావు. యస్. సతీష్ బాబు, టి శివశంకర్ రెడ్డి, యం.వి. రామిరెడ్డి, కె.గ్లోరీ రాణి, యస్.స్వరూప ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతు గుర్తింపు కార్డుల జారీ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు కౌలు రైతు కార్డుల జారీని వేగవంతం చేయాలని శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల తహసీల్దార్ టి రవి మాట్లాడుతూ కౌలుదారు చట్టంలోని విధి విధానాల ప్రకారం గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సంబంధిత గ్రామాల్లో సొంత భూమిలేని కౌలు రైతులను గుర్తించి వారి వివరాలను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేయాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాస్తవ కౌలు రైతులను గుర్తించి వారికి మాత్రమే కౌలు రైతు గుర్తింపు కార్డులను జారీ చేయవలసిందిగా వ్యవసాయ మరియు రెవెన్యూ గ్రామస్థాయి సిబ్బందిని కోరారు. భవిష్యత్తులో సాగు దారు హక్కు పత్రం సీసీఆర్‌సీ ఉన్న రైతులకు మాత్రమే వివిధ ప్రభుత్వ పథకాలు అయిన పంట నమోదు, అన్నదాత సుఖీభవ, విత్తనాల పంపిణీ, సూక్ష్మ పోషకాల పంపిణీ, వంటి వివిధ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వాస్తవ సాగుదారులు సాగుదారు హక్కు పత్రం జారీ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

11 తులాలు బంగారం చోరీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామంలో పట్టపగలు 11 తులాల బంగారం దొంగల పాలైన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన కామిరెడ్డి సుబ్బారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నేను మరియు మా కుటుంబ సభ్యులు ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఇంటికి తాళాలు వేసుకొని ఉపాధి హామీ పనికి వెళ్లాము. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనిది చూసి బయట ఇంటి తాళాలు, లోపల ఉన్న బీరువా తాళాలు పగలగొట్టి 11 తులాలు దాదాపు పది లక్షల విలువైన బంగారం చోరీకి గురైనట్లు వారు తెలిపారు. స్థానిక ఎస్సై కృష్ణ పావని సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి ఒంగోలు నుంచి క్లూస్ టీం పిలిపించి పరిశీలించి నట్లు ఆమె తెలిపారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని దొంగలను పట్టుకుంటామని ఆమె తెలిపారు.

విజయమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని ఇమ్మడిచెరువుకు చెందిన జుటికే ఆరోన్ సతీమణి విజయమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆమె పార్థివ దేహాన్ని వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ క్రమంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో నాగూర్ యాదవ్, మండలం మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోల్లా సుబ్రమణ్యం, మండల కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి, సర్పంచ్ తాత పూడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ఎంపీపీ తాటికొండ

విశాలాంధ్ర -తాళ్లూరు: యోగాతో మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని ఒత్తిడి జయించవచ్చని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద యోగాసనాల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాను కూడ యోగ శిక్షణ పొందానని అందులో అనుభూతి పొందకలిగితే జీవితాంతం యోగాను వదిలి పెట్టమని అన్నారు. మానవ జీవితం యోగాతో ఒక క్రమశిక్షణకు అలవాటు అవుతుందని చెప్పారు. ఎంపీడీఓ దార హనుమంత రావు, తహసీల్దార్ సంజీవ రావు, హోమియో పతి వైద్యురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలకు మట్టి నమూనాలు సేకరణ

విశాలాంధ్ర -తాళ్లూరు: భూసార పరీక్షలకు శుక్రవారం మట్టి నమూనాలను వ్యవసాయాధికారి ప్రసాద రావు ఆధ్వర్యంలో సేకరించారు. మండలంలోని 16 పంచాయితీలలో 804 మట్టి నమూ నాలను, రైతు సేవా కేంద్రానికి 58 చొప్పున సేకరించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం సేకరించిన నమూనాలను కాకుండా మిగిలిన రైతులకు చెందిన నమూనాలను సేకరించనున్నట్లు చెప్పారు.

'హలో మాదిగ చలో వరంగల్'కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-సిఎస్‌పురం : నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇంచార్జ్ జేపి రాజు మాదిగ సిఎస్ పురం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బలబద్ర శ్రీను మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షుడు నేదరపల్లి బెంజిమెన్ మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు బలబద్ర రవి మాదిగ బలబద్ర రాంబాబు మాదిగ వీరి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కేంద్ర పురస్కారం పద్మశ్రీ అవార్డును ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకొని మొదటిసారిగా వరంగల్ రాబోతున్న సందర్భంగా మందకృష్ణ మాదిగకు అభినందనలు తెలియజేయడానికి కనిగిరి నియోజక వర్గంలో సిఎస్ పురం నుండి భారీ సంఖ్యలో వరంగల్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి దోహదపడిన అందరికీ మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేశారు.

ఆక్రమణలో రెడ్డి చర్ల చెరువు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రెడ్డిచర్ల చెరువు ఆక్రమణకు గురైందని బ్రాహ్మణపల్లి పంచాయతీ లోని పామూరు పల్లెకు చెందిన రైతులు సాంబశివరెడ్డి రామకృష్ణారెడ్డి వెంకట్రెడ్డి మరియు రెడ్డిచర్ల చెరువు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి కలసి గిద్దలూరు ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావుకి చెరువు ఆక్రమణకు గురైందని పామూరు పల్లె గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు చెరువులో పొలము సాగు చేస్తున్నారని ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సిబ్బందితో చెరువును పర్యవేక్షించగా చెరువు భూభాగంలో సాగు చేయుటకు సిద్ధంగా ఉంచినటువంటి భూభాగమును గమనించి తన వెంట ఉన్నటువంటి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్‌కి చెరువు యొక్క హద్దులను రెవిన్యూ సర్వేయర్‌తో సర్వే చేయించి చెరువు యొక్క హద్దులను వేయించి చెరువు యొక్క భూభాగంలో ఎవరు సాగు చేయకూడదని నోటీసులు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు రావటంతో పామూరు పల్లె రైతులు హర్షం వ్యక్తం చేశారు. వారి వెంట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుధాకర్, వెంకట్రాం రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల పరిధిలోని యెండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణం నందు 3 నెలల పాటు మహిళలకు ఉచితంగా కంప్యూటర్ కోర్సు శిక్షణ ఇస్తున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వై.అంజమ్మ ప్రకటన ద్వారా తెలియ జేశారు. కావున జిల్లాలోని 15 నుండి 45 సంవత్సరాలు గల మహిళలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9963005209కి సంప్రదించాలని తెలిపారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎస్ సం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	గోకరకొండ కిరణ్‌కుమార్, గోకరకొండ లక్ష్మీ శివపార్వతి HL0000000139450	15-జనవరి-2025 13-జనవరి-25 నాటికి రూ.2081807	ఆంధ్రప్రదేశ్ -523184, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల ఉప జిల్లా, చీరాల మండలం, తోటవారిపాలెం పంచాయతీ, ఏకూరుపాలెం గ్రామ సర్వే నం.497/5, బ్లాక్ నం.3, డోర్ నం.3-99ఎ, అసెస్‌మెంట్ నం.1339, అన్ని ఫిక్చర్లు, ఎలక్ట్రిక్ ఎస్.సి. నం.575తోపాటు 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో గల ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 205.96 చదరపు గజాల విస్తీర్ణం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: గంగిశెట్టి సత్యనారాయణ స్థలం-57 అ॥లు, దక్షిణం: పాపన పోతురాజు స్థలం-76 అ॥లు, తూర్పు: గోళాకారం పున్నయ్య స్థలం-17-09 అ॥లు, పడమర: పంచాయతీ రోడ్డు-38 అ॥లు.	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 27-మే-2025

తేదీ: 31.05.2025
ప్రదేశము: బాపట్ల

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఎన్‌కౌంటర్‌లు ప్రభుత్వ హత్యలే

విశాలాంధ్ర - చీరాల : అటవీ ఖనిజ సంపదను విదేశీ కంపెనీలకు దోచి పెట్టడం కోసం దేశ పౌరులను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా హత్యలు చేస్తోందని అందులో భాగమే సజ్జా వెంకట నాగేశ్వరరావు హత్య చేయబడ్డారని అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు బొప్పూడి అంజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చీరాల మండలం జాండ్రపేట గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాగేశ్వరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ మా సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని, ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కొండారెడ్డి మాట్లా డుతూ లక్షలాది కోట్ల విలువైన అటవీ ఖనిజ సంపదలను నిరంతరం కాపాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను వారికి మద్దతిస్తున్న మావోయిస్టులను ఎదురు కాల్పులు పేరుతో హత్యలు చేస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో దేశంలో మారణకాండకు తెరలేపిందన్నారు. పౌర హక్కుల సంఘం చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక ప్రక్క శత్రుదేశములతో చర్చలు జరుగుతూనే మరోవైపు దేశ సంపదలను దోచుకోవడానికి అడ్డుగా నిలిచిన దేశ పౌరులను వేటాడి చంపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాడ్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు పేరుతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు, లలిత, విజయలక్ష్మి, రాకేష్ తోసహా 28 మందిని పైశాచికంగా హత్య చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం 1,27,000 చెట్లు తొలగించడానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేయటం అందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. విరసం నేత అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ నాటి పీపుల్స్ వార్ పార్టీ చేసిన భూ పోరాటాల ఫలితంగానే బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూమి పంపిణీ జరిగిందని, బడుగు బలహీన వర్గాల ప్రజలపై జరిగిన మారణకాండలను అదుపు చేయగలిగామని దేశ సంపదలను సమానంగా పంపిణీ చేయటానికి ప్రజలను చైతన్యం చేసిన మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయవాది యూ.డి.భీమ్ రావు మాట్లాడుతూ ఎదురు కాల్పులు పేరుతో చంపబడిన దేశ పౌరుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇప్పించాలని అత్యున్నత న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ, కనీసం కుటుంబ సభ్యులకు మరణించిన వారి చివరి చూపు చూడడానికి కూడా అవకాశం ఇవ్వనంత నిరంకుశత్వంగా రాజ్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్,రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు, బీసీ ఫెడరేషన్‌ఉం టుకూరి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మేకల ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ రవిచంద్ర, ప్రొఫెసర్ కారుమంచి విజయ కుమార్, భారత్ బచావో నవజ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

యోగాతో ఆరోగ్యం

విశాలాంధ్ర - పర్చూరు : ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఈవోపీఆర్డి కే సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని అడుసుమల్లి గ్రామంలో నిర్వహిస్తున్న యోగ ట్రైనింగ్ క్లాసులు రెండో రోజు శుక్రవారం కూడా కొనసాగించారు. యోగ ట్రైనింగ్ క్లాసులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రైన్ ద్వారా సచివాలయ సిబ్బందికి స్థానిక యువకులకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. శ్వాస మీద ధ్యాస ఉంచడం ద్వారా ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు. మానసిక ఒత్తిళ్లు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న వాళ్ళకి జూన్ రెండో తేదీన మండల కేంద్రమైన పర్చూరులో జూన్ రెండో తేదీన యోగ పై యువతి యువకులకు పోటీ నిర్వహిస్తారని గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని ఈఓపిఆర్డి తెలిపారు. మండలంలోని సచివాలయాల సిబ్బంది యోగ ట్రైనింగ్ క్లాసులకు వచ్చేందుకు ఆసక్తి చూపే వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా పురస్కరించుకొని నెల రోజులు పాటు యోగ పై ట్రైనింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : శాంతి భద్రతలకు ఎవరైన ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఒంగోలు రూరల్ సి ఐ ఎన్ శ్రీకాంత్ బాబు తెలిపారు. శుక్రవారం ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టరు ఎన్ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ షేక్ రజియా సుల్తాన్ ఇటీవల కాలంలో అమ్మనబ్రోలు గ్రామంలో జరిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసుకు సంబంధించి అమ్మనబ్రోలు గ్రామములో శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఇరు వర్గాల వారితో సమావేశం నిర్వహించారు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడునని హెచ్చరించి ఇరువర్గాల వారిని బైండోవర్ చేసారు.

బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మూడు ఇళ్లలో చోరి చేసి బంగారు ఆభరణాలు, నగదు అపహరించిన సంఘటన మండలంలోని పీవీ పురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తమటం గురు నారాయణరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, వారి వదిన బసవమ్మ ముగ్గురు పక్క పక్క ఇళ్లలోనే నివాసముంటున్నారు. గురునారాయణరెడ్డి కుమార్తె ఇటీవలే ప్రసవించగా ఆమె స్నాన కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో బంధువులంతా గురువారం నాడే ముగ్గురి సోదరుల ఇళ్లకు చేరుకోగా వారందరితో కలిసి ముగ్గురి కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులంతా ఆ రాత్రి ఆరుబయట పడుకుని నిద్రకు ఉపక్రమించారు. ఇదే అదనుగా భావించిన దొంగలు మూడు ఇళ్లలోని ఒక ఇంటి వెనుకవైపున ఇంటి తలుపు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. అనంతరం ముగ్గురి ఇళ్లలోని మూడు బీరువాల తాళాలు పగులగొట్టి 20 తులాల బంగారు ఆభరణాలు, రూ. 60 వేల నగదును అపహరించి ఎత్తుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎస్సై రవీంద్రారెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మార్కాపురం డీఎస్పీ నాగరాజు, కంభం సీఐ మల్లికార్జున పర్యవేక్షణలో క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలను సేకరించి, గ్రామ పరిసరాల్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : పోతుమర్రు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ గోపాల్ రావు (50)శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత ఐదున్నర సంవత్సరాలుగా వేమూరు మండలంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు. గతంలో కుచెళ్ళపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి రెండేళ్ల క్రితం పోతుమర్రు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.

వెన్నుపోటు

(మొదటిపేజీ తరువాయి)

ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు విడుదల కాక కళాశాలల యాజమాన్యాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఆరోగ్యశ్రీ సక్రమంగా అమలు కాక అనారోగ్యం బారిన పడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇలా ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయకపోగా పేదలను మరింత పేదలుగా మార్చాడని ఆయన అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని స్త్రీలకు రక్షణ కరువైందని వారిపై దాడులు పెరిగాయని నియంత్రించే నాధుడే లేడని ఆయన అన్నారు. అన్నదాతలకు మొండి చేయి చూపించి వ్యవసాయదారులను దగా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని వ్యవసాయానికి అందించే సాయం కరువైందని ఇలాగే కొనసాగితే రైతులు వ్యవసాయానికి విరామం ప్రకటిస్తారని ఆయన అన్నారు. జరుగుతున్న పరిణామాలను తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని సంవత్సర కాలంలోనే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా సన్నగిల్లిందని ఆయన అన్నారు. వీటన్నిటిపై ప్రజలను చైతన్యవంతులను చేసి జూన్ 4వ తేదీన నియోజకవర్గ కేంద్రాలలో వెన్నుపోటు నిరసన కార్యక్రమాలు చేపట్టి సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించాలని దానికి గ్రామ గ్రామాన ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును దుయ్యబట్టాలని ఆయన అన్నారు. డాక్టర్ గణేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ అమలు చేశారని గుర్తు చేశారు.గత సంవత్సరం ధాన్యం బస్తా రెండు వేల వరకు ఉంటే ప్రస్తుతం 1300- 1400 వరకు మాత్రమే ఉందని ఇలాగైతే వ్యవసాయం చేయడం కష్టమవుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆక్వారంగాన్ని ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ నాయకత్వం తలపెట్టిన నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు దిండి వెంకటరామిరెడ్డి, నిజాంపట్నం పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ రాంబాబు, రేపల్లె పట్టణ పార్టీ అధ్యక్షుడు కరేటి శేషగిరిరావు, నగరం సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ లుక్క బాపనయ్య పాల్గొన్నారు.

వెంటాడుతున్న తాగునీటి సమస్య

(మొదటిపేజీ తరువాయి)

బిల్లుల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టు కాళ్ళు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోపక్క వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే టన్నెల్-1, టన్నెల్-2 ను అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాజెక్టును పూర్తి కాకుండానే ప్రారంభించడం పట్ల ఆ ప్రాంత ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాదని తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో వైసీపీకి కంచుకోటగా ఉన్నా, ఆ ఎన్నికల్లో వైసీపీని బద్దలు కొట్టి టీడీపీని గెలిపించారు. అయితే తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అయితే నేటికీ ప్రాజెక్టుకు నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపు జరగలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 350 కోట్లు మాత్రమే కేటాయించారు. దీంతో ఆ ప్రాంత వాసులు మరోసారి ప్రభుత్వ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం కేంద్రంగా దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి మార్కాపురాన్ని కలిపి జిల్లా కేంద్రంగా చేస్తామని అప్పటి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అయితే జిల్లా ఏర్పాటుపై ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక లేదు. అదే విధంగా మార్కాపురంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ పనులు మధ్యలో నిలిచిపోయాయి. అపనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ముందుగా రావడంతో జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత వారం రోజుల నుంచి పలు మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదవుతుంది. వేసవి పనులకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సబ్సిడీ ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అంతేకాకుండా బ్యాంకుల ద్వారా అగ్రికల్చర్ రుణాల కోసం బ్యాంకుల చుట్టు రైతులు తిరుగుతున్నారు. వాటిని కూడా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులకు, ప్రజా ప్రతినిధుల మధ్య ప్రొటోకాల్ సమస్యలు, సమన్వయలోపం లేకపోలేదు. వీటిపై కూడా నేడు చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎంపీపీలు, జడ్పీటీలు వైసీపీకి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కూడా వైసీపీకి చెందిన వెంకాయమ్మ ఉన్నారు. జిల్లా అభివృద్ధికి భాగస్వాములై అనేక సమస్యల పరిష్కారానికి ఈ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యేలు, మంత్రులు సమన్వయంతో పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నేడు జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ దేవాలయం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఆలయంలో శ్రీ సీతారామ రామలక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద నవధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజెష్ రత్నం రాజు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరి దేవర అంజయ్య, పాలడుగు చిరంజీవి, మేదరమెట్ల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్ల గట్టు పంచాయితీలో గల వెలుగొండ్రాయిడపల్లిలో మార్కాపురం కనిగిరి నియోజకవర్గం స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు గొట్లగట్టు సర్పంచి తెలుగు యువత నాయకుడు పెరికే సుక్కు దేవ్ బూన్ టిడిపి నాయకులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసికల్లానికి దోహదపడతాయని అన్నారు ఈ సందర్భంగా నాయకులు క్రికెట్ ఆడి ప్రారంభించారు. ఈ పోటీలలో 36 జట్లు పాల్గొన్నాయని గరిమెనిపెంట గొట్లగట్టు, తువ్వపాడు వెలిగొండ రాయుడు పల్లె బీసీ జట్లు తలపడగా గొట్లగట్టు వెలిగొండ రాయుడు పల్లి బీసీ జట్లు గెలుపొందని నిర్వాహకులు సిహెచ్ రోశయ్య పేరయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిటాల సుబ్బయ్య తెలుగు యువత నాయకుడు ముప్పా కాటమరాజు, పొదిలి తిరుపతయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు జూన్ 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఇవో శ్రీ గిరిరాజ సింహంబాబు తెలిపారు. 17 సంవత్సరముల తర్వాత జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు గురించి శుక్రవారం దేవస్థానం ఆవరణలో గ్రామ పెద్దలు, ఉభయ దాతలతో నరసింహ బాబు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరాంరెడ్డి, మాజీ సర్పంచ్ లు కావిటి సుబ్బయ్య, సోమిశెట్టి నారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పందిటి హరీష్, పిడుగు శీను, పేరం రఘునాథరెడ్డి, వాయ్ వాయినేని రాఘవ, పసుపులేటి రఘురాం, బండ్ల నారాయణ పాల్గొన్నారు.

తెనాలిలో యువకులను పోలీసులు కొట్టడం దారుణం

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - చీరాల : తెనాలి పట్టణంలో దళిత, మైనార్టీలకు చెందిన ముగ్గురు యువకులను పోలీసులు నడిరోడ్డుపై కొట్టడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. చీరాల పట్టణంలోని శు క్రవారం జరిగిన సీపీఐ మండల గ్రామ శాఖల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ పోలీసులు అత్యుత్సాహంతో యువకులను అతి దారుణంగా బహిరంగగా మానవత్వం లేకుండా లాఠీలతో కాళ్లతో విచక్షణా రహితంగా కొట్టడం సరైన విధానం కాదన్నారు. పోలీసు సిబ్బందిపై దాడికి యత్నించిన చాలా మంది నాయకులకు పోలీసులు ఇదే శిక్ష వేయగలరా అని ప్రశ్నించారు. కేవలం దళిత మైనార్టీ వర్గాలకు చెందిన వ్యక్తులపై కక్షపూరితంగా రాష్ట్రంలో పోలీస్ శాఖ వ్యవహరిస్తుందన్నారు. చట్టానికి ఏ ఒక్కరూ అతీతులు కాదని చట్టం అందరికీ సమానమే అని ఇదే చర్యలు అన్నీ వర్గాల ప్రజలపై నాయకులపై ప్రదర్శించగలరా అని పోలీసు శాఖను సింగరకొండ ప్రశ్నించారు. నడిరోడ్డుపై యువకులను దారుణంగా కొట్టడం కచ్చితంగా రాజ్య హింసేనని పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు చట్టబద్ధం వ్యవహరించాలని, రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్, నాయకులు మేడా వెంకట్రావు చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు, చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, వేటపాలెం మండల కార్యదర్శి బి వేంకటేశ్వర రెడ్డి, సీపీఐ శాఖా సెక్రటరీలు ఎం సాంబశివరావు, జి దుర్గా ప్రసాద్, ఏ నాగమణి, పి రమేష్, బి లీలా సుఖేశ్వరరావు, యు రామమోహన్ రావు, పి నాగమణి, సీపీఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జెండా.. బడుగు జీవులకు అండ

విశాలాంధ్ర - బాపట్ల : సీపీఐ జెండా బడుగు జీవులకు అండ అని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. రేపల్లె నియోజకవర్గం కల్లిపాలెం గ్రామంలో శుక్రవారం సీపీఐ గ్రామ మహాసభలో సీపీఐ జెండాను రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ నంబూరి సత్యం అవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ సీపీఐ 100 ఏళ్ల చరిత్ర కలిగి పేదలు బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, కూలీలకు అండగా ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిందన్నారు. పనికి తగిన వేతనం దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజలు స్వాతంత్రంగా స్వేచ్ఛగా బ్రతికేందుకు సీపీఐ జెండా నిరంతరం అండగా ఉంటుందన్నారు. 100 ఏళ్లు గడిచిన సందర్భంగా జిల్లాలో సీపీఐ పార్టీ అభ్యున్నతి కోసం గ్రామ శాఖలు నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పోరాటాలే ఊపిరిగా పేద బడుగుల అభ్యున్నతే ధ్యేయంగా సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన ఉంటున్నారు. అనంతరం కల్లిపాలెం గ్రామ శాఖను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. కంతేటి శ్రీనును శాఖ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శులు ఉప్పు చంద్రయ్య, నంబూరి రాధ, కమిటీ మెంబర్లుగా ఉప్పు కోటయ్య, బొజ్జా దావీదులను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. జూలై 23వ తేదీన అద్దంకి పట్టణంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలో పాల్గొనాలని ఏకీగ్రవంగా తీర్మానించారు.

కౌలు రైతుల హక్కు పత్రాలపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఆధ్వర్యంలో కౌలు రైతులకు" పంట సాగు హక్కు పత్రం జారిచేయుట"గురించి రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బందికి విధి విధానాలను తెలిపేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కొమరోలు తహసీల్దార్ మాట్లాడుతూ సీసీఆర్సీ చట్టం ప్రకారం మండలంలోని ప్రతి ఒక్క కౌలు రైతుకి తప్పనిసరిగా కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. కొమరోలు మండలానికి 1074 సీసీఆర్సీ కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వారు ఆదేశాలు జారిచేశారు అని తెలిపారు. దీనికి సంబంధించి గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. సీసీఆర్సీ కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే అని, దాని వలన భూ యజమానులకి ఎటువంటి ఇబ్బంది ఉండదు, కౌలు దారులకు పంట మీద మాత్రం హక్కు ఉంటుంది కానీ భూమి మీద ఎటువంటి హక్కు ఉండదు అని తెలిపారు. కావున భూ యజమానులు కౌలు కి ఇవ్వడంలో ఎటువంటి అనుమానాలు చెందవద్దని తెలిపారు. ఎండోమెంట్ భూములకు కూడా కౌలు కార్డులు ఇవ్వవచ్చని, అసైన్మెంట్ భూములకు ఇవ్వరాదని తెలియజేశారు. ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు తండ్రి కొడుకులకు కౌలు కార్డు ఇవ్వకూడదని తెలియజేశారు. కొమరోలు మండల వ్యవసాయ అధికారి కె. రాజశ్రీ మాట్లాడుతూ భూ యజమానులతో సమానంగా కౌలు రైతులు కూడా అన్ని పథకాల్లో అర్హులు చేసేందుకు పంట సాగు హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కె.శిరీష, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన ఉండాలని కెవికె నోడల్ ఆఫీసర్ టీ మానస అన్నారు. మండలం లోని పోలవరం గ్రామంలో శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ -ఖరీఫ్ కార్యక్రమం టీ మానస ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ కు రైతులు శాస్త్రవేత్తల సలహా లతో సన్నద్ధం అవ్వాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి వివరించారు. రైతులు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలు వేయాలన్నారు. సీనియర్ కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎం బాల మురళీధర్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు ముందే రైతులు వారి వారి పొలాలను లోదుక్కులు చేపట్టాలని, తద్వారా భూమి నుండి ఆశించే వేరు కుళ్ళు తెగుళ్ళ నుండి పంటలను రక్షించుకోవచ్చు అని, అంతేకాకుండా కలుపును కూడా సమర్థవంతంగా అరికట్టవచ్చు అన్నారు. వరిలో వచ్చే ఉల్లికోడు, మొక్కజొన్నలో కత్తెర పురుగు, కందిలో కాయ ఈగ, మారుకా మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులను వివరించారు. దర్శి ఏ డి ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల పథకాలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న భూములలో ఫారెస్ట్ జాతికి లేదా, ఉద్యానవన పంటలను సాగు చేసుకోవడం వలన భూతాపనితగ్గి వర్షాలు కుర వడానికి సకాలంలో దోహదపడతాయని తెలిపారు. ఏవో డీఆర్సీ వి శేషమ్మ మాట్లాడుతూ రైతులకు వివిధ సీజన్లో అవసరమయ్యే రైతు శిక్షణ కార్యక్రమాలను అందజేస్తామని తెలియజేశారు. వీఏ ఏ గజ్జె ప్రదీప్, పాల్గొన్నారు.